ప్రజాశక్తి

శుక్రవారం 8 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

5లో

11న వై.పాలెంకు చంద్రబాబు రాక

5లో

బీటలు వారిన పొలం

నీళ్లు లేక బీటలు వారుతున్న పొలాలు

5లో

మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి

సిఎం ఫేస్ చూపించి..

ఓట్లు అడుగుతాం..

- అభ్యర్థులను వేరే చోటికి మార్చినందు వల్ల నష్టం లేదు..
- ఎంపీ విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-మేదరమెట్ల

సిఎం జగన్ ఫేస్‌ను చూపించి ఓట్లు అడుగుతామని, అభ్యర్థులను వేరేచోటికి మార్చినంత మాత్రాన తమ పార్టీకి ఎటువంటి నష్టం లేదని వైసిపి రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం అద్దంకి- మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన సిద్ధం సభా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సభ జరగడానికి సర్వం సిద్ధం అయినట్లు తెలిపారు. సుమారు 15 లక్షల మంది ప్రజలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఇదే ఆఖరి సిద్ధం సభ అని, ఈ సభలో తమ నాయకుడు గడిచిన ఐదు సంవత్సరాల్లో చేసిన సంక్షేమం, అభివద్ధిని వివరిస్తారని చెప్పారు. రాబోయే ఐదు 2లో

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

డా॥ బెతూన్ నర్సింగ్ హోమ్

(రంగారావు హాస్పిటల్) మంగమూరు రోడ్, ఒంగోలు ఫోన్: 08592-233647

బెతూన్ అంటే మీకు తెలుసు. 24/7 SERVICE

నిజాయితీ - నైపుణ్యం - నాణ్యత - నమ్మకం

స్త్రీ లేకుంటే జననం లేదు.
స్త్రీ లేక పోతే గమనం లేదు..
స్త్రీ లేకుంటే సృష్టి లేదు..
ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో
అక్కడ దేవతలు ఉంటారని.
సకల సృష్టిని కంటికి రెప్పలా తల్లిలా
ఆదరించి మన కోసం నిరంతరం
శ్రమించే మహిళా మూర్తులకు
అంతర్జాతీయ మహిళా
దినోత్సవ శుభాకాంక్షలు...

డా.ఎన్.ఉదయిని
M.D.,(Gyn&Obs)
స్త్రీల మరియు ప్రసూతి వైద్య నిపుణులు

డా.తరిగోపుల స్వాతి
M.S (OBG), MRCOG (UK), FMAS, FMIS, FRM
లాపరోస్కోపి. సంతాన సాఫల్య వైద్య నిపుణులు

డా॥ బెతూన్ నర్సింగ్ హోమ్ & హాస్పటల్ సిబ్బంది

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

Happy Women's Day

సంతానంలేని దంపతులకు
ఆశాజ్యోతి ఒయాసిస్ ఫెర్టిలిటీ
95,000+ సంతోషకరమైన కుటుంబాలు

oasis FERTILITY

స్త్రీ లేకపోతే జననం లేదు. మగువ లేనిదే గమనం లేదు.
అతివ లేకపోతే ఈ సృష్టిలో ఏ జీవం ఉండదు.
ఇంతి లేని ప్రగతి శూన్యం.
కంటి పాపలా సంతానాన్ని కాపాడుకుంటూ
జగతికి జీవనజ్యోతి లా
వెలిగే మహోన్నత అమృతమూర్తికి
ఏమిచ్చి రుణం తీర్చుకోగలం.
ఆమాతృమూర్తికి అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

డా. దీపిక బొప్పన
కన్సల్టెంట్ & ఫెర్టిలిటీ స్పెషలిస్ట్
MBBS, MS (OBG), FRM, FMAS

అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు అందించబడును - IVF | IUI | ICSI | IVM | PGT-A | PGT-M | ERA

ఒయాసిస్ ఫెర్టిలిటీ: డొమినోస్ పైన, BSNL టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు | M: +91 78258 50149

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

Ongole Children's Hospital
ఒంగోలు పిల్లల హాస్పిటల్
అంజయ్య రోడ్, ఒంగోలు. ఫోన్ :08592-220678

Happy Women's Day

స్త్రీ లేకుంటే జననం లేదు.
స్త్రీ లేక పోతే గమనం లేదు.
స్త్రీ లేకుంటే సృష్టి లేదు..
ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో
అక్కడ దేవతలు ఉంటారని.
సకల సృష్టిని కంటికి
రెప్పలా తల్లిలా ఆదరించి
మన కోసం నిరంతరం శ్రమించే
మహిళా మూర్తులకు
అంతర్జాతీయ మహిళా
దినోత్సవ శుభాకాంక్షలు...

డాక్టర్ జి.మృదుల
MBBS, DNB- Pediatrics
Fin (Fellow in Neonatology)
Regd. No:96896
పుట్టిన మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు

పొదిలిలో కృష్ణ చైతన్య ప్రచారం

ప్రజాశక్తి-పొదిలి

ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబును గెలిపించాలని కోరుతూ తనయుడు కష్ణ చైతన్య బుధవారం పొదిలిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా పొదిలి అడ్డరోడ్డులోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కృష్ణ చైతన్య పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 11,12 వార్డులో ఆయన ఇంటింటికీ తిరిగి తన తండ్రి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారిని గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర ఖనిజా సంస్థ డైరెక్టర్ కెవి రమణారెడ్డి మాజీ ఎంపీపీ జడ్పిటిసిలు కోవెలకుంట్ల నరసింహారావు సాయిరాజేశ్వరరావు, వైసీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి గొలమారి చెన్నారెడ్డి, వైసీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, పొదిలి, కొనకనమిట్ల మండలాల పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి శ్రీనివాసరెడ్డి, మోరా శంకర్ రెడ్డి, ఉడుముల పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మమ్మ, యక్కలి శేషగిరిరావు, కంకణాల రమేష్, తాతా సత్యనారాయణ, సిసికెఆర్ శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న కృష్ణచైతన్య తదితరులు

సిఎం ఫేస్ చూపించి..ఓట్లు అడుగుతాం..

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరాల్లో చేయబోయే అంశాలను కూడా వివరిస్తారని పేర్కొన్నారు. సిద్ధం మహాసభకు ముందుగా తమ అభ్యర్థుల ఎంపిక పూర్తి కావచ్చిందన్నారు. తమ మేనఫెస్టోను కూడా సభలో వివరిస్తామన్నారు. మార్చి 13, 14 లేదా 15 తేదీలలో ఎన్నికల ప్రకటన రావచ్చన్నారు. ఆరు జిల్లాల నుంచి ప్రజలు సభకు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్, యర్రగొండపాలెం వైసీపీ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాణెం హనిమిరెడ్డి పాల్గొన్నారు.

కంప్యూటర్ గది ప్రారంభం

ప్రజాశక్తి- కొనకనమిట్ల

మండలంలోని పెదారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని కంప్యూటర్ గదిని ఎంపీటీసీల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి, పెదారికట్ల పాఠశాల పూర్వ విద్యార్థి వరికూటి వెంకట రమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కంప్యూటర్ పట్ల ప్రావీణ్యతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్న స్థాయికి చేరారని ఆయన గుర్తు చేశారు. ఇక్కడ చదువుతోపాటు మంచి క్రమశిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులు కూడా బాగా చదువుకొని తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు మాట్లాడుతూ తమ పాఠశాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని తాము అడిగిన వెంటనే కంప్యూటర్లను ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని పాఠశాల తరపున రమణారెడ్డికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న వివి రమణారెడ్డి

దళితుల సమస్యలపై స్పందించిన తహశీల్దారు

ప్రజాశక్తి-పొదిలి

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో దళితుల శ్మశాన వాటిక సమస్యపై ఆ గ్రామ దళితులు తహశీల్దారు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన తహశీల్దారు మహమ్మద్ జియా రెవెన్యూ సిబ్బందితో కలిసి వివాదాస్పద శ్మశాన వాటికను పరిశీలించారు. ఉప్పలపాడు గ్రామ సర్వే నెంబర్ 56/1 గ్రామకంఠం కాగా, 56 బై రెండు సెటిల్మెంట్ పట్టా ఉంది. అయితే గత కొన్ని ఏళ్లుగా దళితులు సదరు పట్టా భూమిని శ్మశాన వాటికగా వాడుకుంటున్నారు. సదరు భూమికి సంబంధించిన పట్టాదారుల వారసులు శ్మశాన వాటికకు అడ్డంకులు సృష్టించారు. ఈ విషయంపై తహశీల్దారు మహమ్మద్ జియా ఇరు వర్గాలతో మాట్లాడి సున్నితంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఇరువర్గాల వారికి సర్దిచెప్పారు. దీనిపై విచారణ చేసి న్యాయం చేస్తామని అన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం లోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. శివరాత్రి వేడుకలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 150 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, త్రిపురాంతకం సిఐ సుబ్బారావు, ఎస్ఐ సాంబశివరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

గౌరవ వేతన నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మసీదుల్లో పనిచేస్తున్న మౌజన్, ఇమామ్‌ల గౌరవ వేతనం నిధులను వెంటనే విడుదల చేయాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇమామ్, మౌజన్ గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం యూనియన్ లీగ్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మసీదులలో పనిచేసే ఇమాం, మౌజన్‌లకు గౌరవ వేతనం కింద ప్రభుత్వం 15 వేల రూపాయలు ఇచ్చారన్నారు. గత 7 నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేయకపోవడంతో ఇమామ్, మౌజన్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగులో ఉన్న మౌజన్, ఇమామ్‌ల గౌరవ వేతనం, మసీదుల మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మార్కాపురం ఉప కలెక్టర్ రాహుల్ మీనాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అల్లాబకష్, ఉపాధ్యక్షులు షేక్ యాసిన్, సహాయ కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్, కోశాధికారి షేక్ ఇమ్రాన్, దర్శి ఇన్‌ఛార్జి అబ్దుల్ వహాబ్, మార్కాపురం అధ్యక్షులు పఠాన్ కరీముల్లా, ఎస్‌డిపిఐ నాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఉప కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిములు

పురుషులతో సమానంగా మహిళలు ఎదుగుతున్నారు: నిఖిల

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: మహిళలే సృష్టికి మూలమని, వివిధ రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు ఎదుగుతున్నారని రెయిన్‌బో ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ దొంతా నిఖిలా కిరణ్ తెలిపారు. గురువారం యర్రగొండపాలెంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా నిఖిలా కిరణ్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలో 800 కోట్ల జనాభాలో 400 కోట్ల మంది మహిళలు ఉన్నట్లు చెప్పారు. మహిళలు లేకపోతే ప్రపంచం నడవదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మి, స్వాతి, స్వప్న, అరుణ, సోనియా, నజీమా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ చైర్మన్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు మంచా సాయి ఆధ్వర్యంలో ఆ సంఘం గిద్దలూరు నియోజకవర్గ కమిటీ సభ్యులు, పాపాయిపల్లి ఎస్సీ కాలనీ వాసులు గురువారం ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బేస్తవారిపేట మండలం పాపాయిపల్లి ఎస్సీ కాలనీ (జిల్లా పరిషత్ బాలరాజు పాఠశాల ద్వారం వద్ద) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని, ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. అందుకు ఆయన తన సమ్మతిని తెలియజేసినట్లు వెల్లడించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో మాల మహానాడు గిద్దలూరు అధ్యక్షుడు దార్ల సురేష్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

కాపీలు కొట్టడమే టిడిపి పని

- పవన్ ఎక్కడ పోటీ చేస్తాడో తెలియని పరిస్థితిలో ఉన్నాడు
- మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి -శింగరాయకొండ

ఓ పక్క తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన పేర్లను కాపీ కొట్టడమే పనిగా పెట్టుకుందని, మరోపక్క జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ పోటీ చేస్తారో తెలియని పరిస్థితిలో ఉన్నాడని రాష్ట్ర మంత్రి, కొండపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం రాత్రి శింగరాయకొండ గంజి వారి కల్యాణ మండపంలో ఈ నెల పదో తేదీ మేదరమెట్లలో జరిగే సిద్ధం సభకు సన్నాహక సమావేశం జరిగింది. మంత్రి సురేష్ మాట్లాడుతూ సిద్ధం సభకు కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ ఎత్తున వైసీపీ కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. సిద్ధమని వైఎస్.జగన్మోహన్ రెడ్డి పెడితే మేము సిద్ధమని చంద్రబాబు నాయుడు కాపీ కొట్టి మరీ పేర్లు పెట్టుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సిద్ధం అంటూ రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతుంటే వీళ్లు మాత్రం పొత్తుల కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు, తన్నీరు సుబ్బారావు, దాకా పిచ్చిరెడ్డి, సర్పంచ్ తాటిపర్తి వనజ పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

మా తండ్రి గారైన కీ॥శే॥ నందం జయరావు, (రిటైర్డ్ టీచర్) పేరున ఉన్న మార్కాపురం పట్టణ పరిధిలోని సర్వే నెంబర్ 427నకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు 03-03- 2024వ తేదీన జిరాక్స్ తీసుకునేందుకు వెళుతుండగా మార్కాపురం పట్టణంలోనిఆర్‌టిసి బస్టాండు సమీపంలో పోయినవి. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరు.

ఇట్లు
ఎన్.ఎస్.ఎ.ఎల్.రవికుమార్, టీచర్
1-203-పి-1ఎ, పూల సుబ్బయ్య కాలనీ (వెస్ట్)
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
సెల్: 7036855662.

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.No.6/2022

దామా అంజయ్య వ గైరాలు ... పిటీషనర్స్
Vs
ఏనుగంటి @ యేనుగంటి రామారావు వగైరాలు ..... రెస్పాండెంట్స్

1వ రెస్పాండెంట్స్:
ఏనుగంటి @ యేనుగంటి రామారావు
తండ్రి పెద వెంకయ్య,
R/o రాజంపల్లి గ్రామం, దర్శి మండలం,
ప్రకాశం జిల్లా.

పై నంబర్‌న పిటిషనర్స్ మీపై పిటిషన్ పరిహార నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీస్ నిమిత్తం తేదీ: 11-04-2024 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడున ని తెలియచేయడమైనది.

వాయిదా తేది : 11.04.2024
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి,ప్రకాశం జిల్లా.
సెల్:9032270354

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
FDP.No.405/2021
O.S.No.135/2016

మన్నం ఉషా కిరణ్ ..... పిటిషనర్
Vs
వేమూరి హిమబిందు వగైరాలు ..... రెస్పాండెంట్స్

రెస్పాండెంట్స్ 2,4,6:
R2) కిలారి కోటేశ్వరమ్మ, భర్త లేట్ రమణయ్య
R/o మూగ చింతల గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.
R4) బత్తుల చినపిచ్చయ్య తండ్రి నరసయ్య
R/o రాయవరం గ్రామం, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.
R6) పాతకోట వెంకటరమణమ్మ భర్త కృష్ణారెడ్డి,
R/o విశ్వనాథపురం, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్‌న పిటేషనర్ మీపై పిటిషన్ పరిహార నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:18-03-2024 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసుకోనగలరు. లేని యెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది: 18.03.2024
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి,ప్రకాశం జిల్లా.
సెల్:9032270354

ప్రజాశక్తి
శుక్రవారం 8 మార్చి 2024

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని సోమరాజుపల్లి గ్రామంలో మదర్ ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు సిఎం జగన్ అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.జయరాం మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధాని బాషా, రాంబాబు, దివ్య, వెంకటరావు, నాగమణి, హైమావతి, వైస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, యనమల మాధవి, ఎస్‌కె.సుల్తాన్, పిట్టా బ్రహ్మయ్య, ఎస్‌కె సలీంబబాషా, ఎస్‌కె.పటేల్ తదితరులు పాల్గొన్నారు.

దర్శి : మహిళలు తమ హక్కులు విధులు తెలుసుకుని అన్ని రంగాల్లో రాణించాలని సిడిపిఒ భారతి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ భారతి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఎంపిడిఒ హనుమంత రావు, ఎంఇఒలు కాకర్ల రఘురామయ్య, రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, ప్రతి మహిళ చైతన్యవంతురాలు కావాలని ఎంపిపి గాయం సావిత్రి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవాన్ని ఎంపిడిఒ కె.లలిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం

మహిళలను సన్మానిస్తున్న మంత్రి సురేష్

మహిళలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపిపి గాయం సావిత్రి, ఎంపిడిఒ లలిత, మహిళా సర్పంచులు, మహిళా ఎంపిటిసిలు, మహిళా అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి కష్ణారావు, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ రాణి,వైస్ ఎంపిపి రుద్రపాటి శోభ, ఇఒఆర్‌డి షరీఫ్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచి కూడలి అరుణ, లింగంగుంట్ల సర్పంచి మద్ది నాగ రత్తాలు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసా బేగం, ఉపాధ్యాయురాళ్లు దివ్య భారతీ, సుభాషిణి, సంధ్యారాణి, నవ్య, జూనియర్ అసిస్టెంట్ యశోధరను సన్మానించారు.

మద్దిపాడు : శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మద్దిపాడు, పెదకొత్తపల్లిలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో మహిళల సంఖ్య పెరుగుతుందన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. ,సమానపనికి సమానవేతనం ఇవ్వటంలేదన్నారు. సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ వయస్సు తో నిమిత్తం లేకుండా ఆడవారిపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రంలో పావులూరి అంజయ్య, అనిత, జయ చంద్రమణి,రూతు , అన్నపూర్ణ, రాజకుమారి, నాగలక్ష్మి, అక్కమ్మ అంగనవాడీలు, ఆషా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

కనిగిరి : కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 36 మంది మహిళా పారిశుద్ధ కార్మికులను శాలువతో సన్మానించి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ దేశాభివద్ధిలో భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ సతీమణి మంజు భార్గవి , వైసిపి మహిళ నాయకురాలు తమ్మినేని సుజాత రెడ్డి, వార్డు మెంబర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ కమిషనర్ రంగారావు పాల్గొన్నారు.

ఐకిడ్స్ పాఠశాలలో..

కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ షేక్ రజియా, ప్రిన్సిపల్ షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి ,జన విజ్ఞాన వేదిక కార్యదర్శి గయాజ్ , గురవాజి పేట ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షహతాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అతిథులను ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, ఉషారాణి, గీతా, జబీనా, ప్రియదర్శిని, కనకదుర్గ, అమరేశ్వరి పాల్గొన్నారు.

రాచవారిపాలెంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ '

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని రాచవారిపాలెంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, గ్రామ అధ్యక్షుడు అడ్డాల ఫణి, రైతు అధ్యక్షుడు రావి ఉమా మహేశ్వరరావు, స్వయంపు శ్రీను, రావి శ్రీను, ఎద్దుసురేష్, సుదర్శి వెంకట రావు, కూచిపూడి నాగభూషణం, కూచిపూడి వెంగయ్య, కూచిపూడి కపారావు, కూచిపూడి డేవిడ్,ఆడక స్వాములు, జనసేన మండ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో బిటిరోడ్డు నిర్మాణానికి ఎంపిపి నలమలపు అంజమ్మ తో కలిసి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు అనంతరం వినోదరాయుని పాలెంలో సర్పంచి ఘట్టమనేని అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైసిపి జెండాను మంత్రి ఆవిష్కరించారు. కనపర్తి పంచాయతీ పరిధిలోని చిన్నంగారి పట్టపు పాలెంలోని మత్స్యకార కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలకు

శంకుస్థాపనలో మంత్రి , ఎంపిపి

ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా వైసిసి యువ నాయకులు గొట్టిపాటి భరత్ మంత్రి నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నలమలపు కష్ణారెడ్డి, పి.శ్రీమన్నారాయణ, త్రినాథ్‌రెడ్డి, ఓబుల్ రెడ్డి, వివిధ గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో సమావేశం

ప్రజాశక్తి- కొత్తపట్నం

స్థానిక నల్లూరి గార్డెన్స్‌లో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలతో గురువారం వేర్వేర్లు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే 50 రోజులు పార్టీ గెలుపు కోసం అందరూ పనిచేయాలని సూచించారు. గ్రామాలలో చిన్న చిన్న విబేధాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ద్వారాబాకుల శ్రీనివాసరెడ్డి, జంపని రామచంద్ర గౌడ్, నాలం నరసమ్మ, గేనం సుబ్బారావు,సింగిరి శ్రీను, బాలగాని వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

అర్హత ఉన్న అంగన్‌వాడీ ఆయాలకు

ప్రమోషన్లు ఇవ్వాలి

మద్దిపాడు : అర్హత ఉన్న అంగన్‌వాడీ ఆయాలకు ప్రమోషన్ ఇవ్వాలని, లేకపోతే ఈనెల 11 నుంచి నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు జయప్రద, ధనలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలోని యుడిసి గాలిబ్‌కు గురువారం వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దిపాడు ఐసిడిఎస్ పరిధిలోని సంతనూతలపాడు మండలం బొడ్డపాటివారిపాలెం, మద్దిపాడు మండలం నేలటూరు-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న హెల్పర్లకు ప్రమోషన్స్ ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నట్లు తెలిపారు. వారికి వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 11 నుంచి అంగన్‌వాడీ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపడుతామని వారు హెచ్చరించారు.

సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

457 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల

సెబ్ అధికారులు 457 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజ మహేంద్రవరం నుంచి ఎపి39 టిహెచ్ 6238 నెంబర్ వాహనంలో చెన్నై కి అక్రమంగా గంజాయి తరలిస్తుండగా బాపట్ల సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సెబ్ జిల్లా అధికారి నరసింహారావు తెలిపిన వివరాలు ప్రకారం.. రాజమహేంద్రవరం నుంచి చెన్నైకు పెద్ద లారీలో మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో బాపట్ల బైపాస్ వద్ద జాతీయ రహదారి మార్గంలో మరుప్రోలు వారి పాలెం వద్ద దారి కాచి లారీలో తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. లారీ తో పాటు గంజాయి కి సంబంధించిన కారులో ఉన్న ముగ్గురిని వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.25 లక్షల వరకు ఉండొచ్చని నరసింహారావు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల్లో ఇద్దరు రాజమహేంద్రవరానికి చెందినవారు కాగా ఒకరు చెన్నైకి చెందిన వ్యక్తి అని తెలిసింది. గంజాయి తరలిస్తున్న లారీ తోపాటు కారును సెబ్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణా వెనుక ఉన్న ముఠా గుట్ట రట్టు చేసేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బైకు అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

బైకు అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన జరుగుమల్లి మండల పరిధిలోని పాలేరు బ్రిడ్జిపై గురువారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం తిమ్మన్నపాలెంకు చెందిన ఏసు పాదం(40) అనే వ్యక్తి మృతిచెందాడు. మృతుడు కావలి నుంచి బైకుపై స్వగ్రామానికి వస్తున్నాడు. అదే సమయంలో ఘటన స్థలం వద్ద బైకు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో ఏసుపాదం బ్రిడ్జి పైనుంచి కింద పడటంతో అక్కడికక్కడే మతి చెందాడు. జరుగుమల్లి పోలీసులు ఘటనా పరిశీలించి మృతదేహాన్ని పోస్టు మార్టం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

మృతిచెందిన ఏసుపాదం

వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నందనవనం ఎంపిటిసి సూరిశెట్టి నారాయణస్వామి తెలిపారు. మండల పరిధిలోని నందనవనం హైస్కూల్‌లో గురవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ గుర్రం పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థులకు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్య మీద దష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల రామకష్ణ, విద్యా కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

సిఎస్‌పురం గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ హాజీ మలాన్ కుమార్తె వివాహం వేడుకలు స్థానిక ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కదిరి పార్థసారధి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నగదు అందజేస్తున్న వికలాంగుల సంఘం ప్రతినిధులు

వికలాంగులకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొప్పరం గ్రామానికి చెందిన వికలాంగుడు షేక్ అల్లిసా కుటుంబానికి గురువారం వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు తోడేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వికలాంగులు కొందరు ఆర్థిక సహాయం అందజేశారు. వికలాంగుడైన షేక్ అల్లీసాకు రెండేళ్ల క్రితం పక్షవాతం సోకడంతో మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ పోషణ జరగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలిసిన తన తోటి వికలాంగులు చలించి పోయారు. తలా కాస్త వసూలు చేసి రూ.7వేల నగదును అల్లీసా కుటుంబానికి అందజేశారు. తమను ఆర్థికంగా ఆదుకున్న తోటి వికలాంగులకు అల్లిసా కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగ సభ్యులు గురిశెట్టి ప్రభుదాసు, మిరియాల శ్రీనివాసరావు, మంచా రాంబాబు, షేక్ రసూల్, గుంజి లక్ష్మణరావు పాల్గొన్నారు.

టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం చేస్తున్న నాయకులు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూకలసి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెనాలి క్రాంతి సుమన్ అన్నారు. మండలంలోని ఉప్పుడి గ్రామంలో గురువారం శంఖారావం, బాబు షుర్యిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు మినీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం తెనాలి క్రాంతి సుమన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను, అరాచకాలను, అన్యాయాలను వ్యతిరేకించాలని అన్నారు. ప్రజా వ్యతిరేక వైసిపి ప్రభుత్వంను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అబద్దాలు, అభూత కల్పనలతో అధికారంలోకి వచ్చారని అన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం పూర్తిగా గాడితప్పి తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని అన్నారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని అనగాని శివప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. వైసిపి అరాచకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. టిడిపి అధికారానికి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. 18ఏళ్లు దాటిన మహిళల కాతాల్లో ప్రతినెలా రూ.1500జమ చేస్తామని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. కార్యక్రంలో గూడపాటి శ్రీనివాసరావు, యలవర్తి లక్ష్మి, కమతం శివ, రాజారావు, శ్యామ్ పాల్గొన్నారు.

రేపు గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మెదరమెట్ల

కొరిసపాడు మండలం మేదరమెట్లలో రూ.60లక్షలతో డిజిటల్ లైబ్రరీని నిర్మించారు. రేపు అనగా శనివారం 9న లైబ్రరీ ప్రారంభానికి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లైబ్రరీ ప్రారంభోత్సవంలో చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు హాజరు కావాలని సర్పంచ్ బొనిగల ఎలిసెమ్మ కోరారు. దీనితో పాటు సచివాలయాల ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు.

నీళ్లు లేక బీటలు వారుతున్న పొలాలు

◆ నాడు అతివృష్టి, నేడు అనావృష్టితో నష్టపోతున్న మిర్చి, పొగాకు రైతులు ◆ పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్లతో నీటిని కొంటున్న రైతులు

సాగునీరు లేక టాంకర్ల ద్వారా తెచ్చుకుంటున్న రైతులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో మిరప, పొగాకు పంటలను సాగు చేసిన రైతులు గత డిసెంబరు మొదటి వారంలో సంభవించిన తుపాను కారణంగా భారీగా పంటలను నష్టపోయారు. నష్టం వచ్చినా రైతులు చేసేది ఏమిలేక అప్పులు తెచ్చి తిరిగి మిరప, పొగాకు పంట సాగుచేశారు. మిరప కాయలు, పొగాకు చేతికందే స్థితిలో ఆరు తడులకు కూడా నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాగునీరు లేక పొలాలు నెర్రెలిస్తున్నాయి. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం కారంచేడు, పర్చూరు ప్రాంతంలో రబీలో సుమారు 16వేల ఎకరాల్లో మిరప, 29వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. మూడు నెలలుగా వర్షాలు పడక, కొమ్మమూరు కాలువ ద్వారా నీరు రాక రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అధిక వ్యయప్రయాసలతో ఇబ్బందులు పడుతున్నారు.

దూర ప్రాంతాల నుంచి టాంకర్ల ద్వారా సాగు నీరు తెప్పించుకుని పంటలను కాపాడుకునే మిరప, పొగాకు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడ నీరు ఉంటే అక్కడ నుంచి ఒక్కొక్క ట్యాంకరుకు రూ.3వేలు ఖర్చుపెట్టి నీరు తెచ్చుకుంటున్నారు. ఇలా ఎకరాకు ఒక తడికి 10టాంకర్ల వరకు నీరు అవసరం కావడంతో సాగునీటి కోసమే రూ.30వేల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యలో సాగు నీరు అందకపోతే మరొక రెండు తడులకు ఖర్చు పెట్టాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. గతంలో మిరప సాగు కోసం ఎకరాకు రూ.లక్షన్నర వరకు ఖర్చు అయిందని రైతులు చెబుతున్నారు. తుపాను కారణంగా వచ్చిన వరదలకు మిరప, పొగాకు కుళ్లిపోయాయని, అవి పీకేసి మళ్లీ సాగు చేశామని, ఇప్పుడు సాగుకు మరొక రూ.లక్ష ఖర్చుపెట్టామని రైతులు చెప్తున్నారు. ఈ దశలో ఉన్న పంటలను కాపాడానికైనా కొమ్మమూరు కాలువకు ప్రభుత్వం నీరు విడుదల చేసి ఆరుతడి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

నీళ్లు ఇచ్చి పంటలను కాపాడాలి

స్వర్ణ గ్రామంలో 9ఎకరాల్లో మిర్చి సాగు చేశా. ఎకరాకు రూ.లక్ష ఖర్చు అయింది. ప్రస్తుతం మిరప కాయలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి. నీరు లేక పొలం బీటలు వారుతుంది. ఒక్కొక్క ట్యాంకర్‌కు రూ.3వేలు ఖర్చు అవుతుంది. ఎకరాకు పది ట్యాంకర్లు నీటిని కొనుగోలు చేస్తున్నా. గతంలో ఇదే పొలంలో తొమ్మిది ఎకరాలు మిర్చి వేశా. అది వరదలకు పూర్తిగా కుళ్ళిపోయింది. ఆ పంటను పీకేసి మళ్లీ తొమ్మిది ఎకరాల్లో మిర్చి పంట వేశాను. మొత్తం ఇప్పటివరకు ఎకరాకు రూ.3లక్షలు ఖర్చు అయింది. అదనంగా ఇప్పుడు సాగునీరు కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో వరదలకు నష్టపోయిన నష్టపరిహారం ఇంతవరకు రాలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా నష్టపరిహారం ఇవ్వాలి. అలాగే చేతికొచ్చే దశలో ఉన్న మిర్చి, పొగాకు పంటలను కాపాడడానికి నీరు విడుదల చేయాలి.

నీరుకట్టు నరసింహారావు, రైతు స్వర్ణ, కారంచేడు మండలం

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ప్రజాశక్తి-అద్దంకి

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కెఆర్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా పట్టణ సమీపంలోని సింగర కొండ వద్దనున్న డిగ్రీ కళాశాల్లో కాలేజీ మహిళా సాధికారత సంస్థ, యాంటీ సెక్సువల్ ర్యాగింగ్ ప్రివెన్షన్ కమిటీ ఆధ్వ ర్యంలో ప్రపంచంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు అధి రోహించిన మహిళలు, వారి గొప్పతనంపై అవగాహన కల్పించారు. అనంతరం మహి ళా అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ పివి హేమలత, అనిత, షర్మిలా రాణి, రాజశేఖర్, ప్రభాకర్, కొండయ్య శర్మ, అశోక్ కుమార్, నయీం, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

బాపట్ల : సమాజంలో మహిళా చైతన్యం పెరిగిందని, స్వయంశక్తితో అన్ని రంగాల్లో పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారని బాపట్ల ఆహార విజ్ఞాన కళాశాల ప్రొఫెసర్ జాగర్లమూడి లక్ష్మీ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భం గా గురువారం స్త్రీ శక్తి భవన్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వశక్తి – మహిళ కార్యక్ర మంలో ఆమె మాట్లా డారు. వివిధ రంగా ల్లో వ్యాపార వేత్తలు గా మన్ననలందు కుంటున్న 16మంది మహిళా వ్యాపార వేత్తలను సత్కరిం చారు. రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ నారా యణ భట్టు మాట్లా డుతూ సాంఘీక అసమానతలు దాటుకుని ఇతరు లకు మార్గదర్శకంగా నిలిచిన మహిళలను గుర్తించి గౌరవించు కుంటే మరి కొందరికి మార్గ దర్శకులు అవుతారని అన్నారు. రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి ఎండి సాదిక్, మహిళా క్రాంతి పథం ఎపిఎం దగ్గుపాటి సురేష్, గోపీ కృష్ణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక కెఎస్‌కె మహిళా జూనియర్ కళాశాల్లో సంబరాలు నిర్వహించారు. వెల్లటూరు పిహెచ్‌సి డాక్టర్ సిహెచ్

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు

రామలక్ష్మిని ఘనంగా సత్కరించారు. సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఐద్వా రాష్ట్ర నాయకులు పద్మ మాట్లాడారు. మహిళా హక్కులను వివరించారు. మండల పరిషత్ కార్యాలయం లో మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఐసిడిఎస్, సచివాలయాల సిబ్బంది ఆయా రంగాల్లో పనిచేసే మహిళలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరివీధుల ఉదయభాస్కరి, ఎంపీపీ డివి లలిత కుమారి, సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి,

మహిళను సన్మానిస్తున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు

ఎంపీటీసీలు, సర్పంచులు, మహిళా కార్యదర్శిలు, అంగన్‌వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సభ నిర్వహించారు. ఎంపీడీఓ బిఎం లక్ష్మీ కుమారి మాట్లాడుతూ సనాతన సాంప్రదాయాలను పక్కనపెట్టి ప్రతి మహిళ వంటింటికే పరిమితం కాకుండా అన్నిట్లోనూ ముందుండాలని కోరారు. సమానత్వ సాధన కోసం ఉద్యమించడమే నేడు మహిళల ముందున్న కర్తవ్యమని అన్నారు. ఎంపీపీ కమ్మిల నాంచారమ్మ, అమృతలూరు ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి, వేమూరు ఎఎంసి ఛైర్మన్ ఉప్పు శిరీషను సన్మానించారు.

వైద్యురాలు రామలక్ష్మీ సన్మానిస్తున్న అధికారులు

మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సత్కారం

మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకంగా మారిందని వెలుగు ఎపిఎం డి మస్తానరావు అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం జరిగిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా ఆయన మాట్లాడారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ఇల్లూరి లక్ష్మీ శేషు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. స్త్రీలు ఎదుర్కొనే సమస్యలను ఎలా జయించాలో పిహెచ్‌సి డాక్టర్ జ్యోత్స్న వివరించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీసీ వెంకయ్య, అకౌంటెంట్ జి పుష్పరాణి, విఒఎలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎపిఎం

జాతి జాగృతికి జనని పాత్ర కీలకం

ప్రజాశక్తి-బాపట్ల

జాతిని జాగృతం చేయడంలో జనని పాత్ర కీలకమైందని ట్రెజరీ, అకౌం ట్స్ అధికారి రంగిశెట్టి శివ కామేశ్వరి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా ప్రజాశక్తి తో ఆమె మాట్లాడారు. గతం కంటే అనేక రంగాల్లో మగువలు తెగువ చూపుతున్నారని అన్నారు. మహిళలు ఉన్నత విద్యలో రాణిస్తున్నారని అన్నారు. ఒక దీపం వెయి దీపాలను వెలిగిస్తుందన్న ఆర్యోక్తికి అక్షర రూపం ఇస్తూ విద్యావంతురాలైన మహిళ యావత్తు వంశానికే వెలుగునిస్తోందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళుతూ మరింత చైతన్యంతో గుర్తింపును ఆశిస్తున్నారని పేర్కొన్నారు. స్త్రీలు అనేక రంగాల్లో తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరిగిందని అన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంలో మహిళలు పురుషులకు ధీటుగా బాధ్యత నిర్వహిస్తున్నారని అన్నారు. అయితే ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

డిటిఎఓ శివకామేశ్వరి

11న వై.పాలెంకు చంద్రబాబు రాక



ప్రజాశక్తి- యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఈ నెల 11న జరగబోయే ప్రజాగళం కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని ఆ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి 565 జాతీయ రహదారికి ఆనుకొని మండలంలోని గురిజేపల్లి గ్రామం వద్ద కావాల్సిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆ ప్రాంతాన్ని ఎరిక్షన్‌బాబు నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్‌తో పాటు సభా స్థలం పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రు నాయక్, చిట్టేల వెంగళరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మెడబలిమి అచ్యుతరావు, వలరాజు, పాలడుగు వెంకట కోటయ్య, కె భాస్కర్, చెవుల అంజయ్య, బోడా శ్రీశైలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఇంటి పట్టా అందజేస్తున్న బాలినేని

ఒంగోలు నగరంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని, పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పలు డివిజన్‌లలో గురువారం ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమాల్లో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు, బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచిదేవి, కార్పొరేటర్ ఇమ్రాన్‌ఖాన్, శాండిల్యా పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల 'ప్రతిభ'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గురువారం విడుదలైన ఆల్ ఇండియా జెఈఈ మెయిన్స్.. 2024 పరీక్షా ఫలితాలలో శ్రీ ప్రతిభా విద్యార్థులు రాణించారు. గట్టమనేని మోహితా సాయి 99.49, పుట్లూరి గోవర్ధన్ 98.59, దారం శ్రీవర్ధన్ రెడ్డి 98.38 పర్సంటైల్ సాధించారు. అదే విధంగా 90 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 20 మంది, 80 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 46 మంది ఉన్నారని శ్రీ ప్రతిభ విద్యా సంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులను వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సిఈఓ జయప్రకాశ్ నారాయణ్ అభినందించారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న డాక్టర్ శాంతకుమారి

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం సభ నిర్వహించారు. మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు, న ర సం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ సభకు అధ్యక్షత వహించారు. అతిథులుగా అడ్మినిస్ట్రేటర్ ఫర్ శక్తి వన్ స్టాప్ సెంటర్ జ్యోతి సుప్రియ, డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, ప్రముఖ రచయిత శ్రీ అరణ్యకృష్ణ, న ర సం జిల్లా అధ్యక్షులు మున్నంగి రాజకుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మహిళలు సాధించిన పురోభివద్ధి గురించి తమ సందేశాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట మహిళలైన డాక్టర్ మండువ కమల, నారాయణ విద్యాసంస్థల ప్రిన్సిపల్ కొల్లా సౌజన్య, వర్ధమాన గాయని కె.శైలజను ఘనంగా సన్మానించారు.

రాఘవరెడ్డిని కలిసిన కార్పొరేటర్ రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాఘవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని జన సేన పార్టీ నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలు ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర నాయకులు నూకల బ్రహ్మానాయుడు, ఇర్ఫాన్, మణికుమార్, భూపతి రమేష్, నరేష్, హరి, ఈశ్వర్, పవన్‌కళ్యాణ్, సాయి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు

యుద్ధ ప్రాతిపదికన చర్యలు

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- జడ్పీ జనరల్ బాడీకి ఎమ్మెల్యేల డుమ్మా
- గంటన్నరలోనే ముగిసిన సమావేశం

జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ సర్వసభ్య సమావేశం ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో తాగునీరు, ప్రభుత్వ ప్రాధాన్య భవవాల నిర్మాణం, ఉపాధి హామీ పనులపై ప్రధానంగా చర్చించారు. జడ్పీ సర్వసభ్య సమావేశం కేవలం గంటన్నరలోనే ముగియటం గమనార్హం. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు త్వరగా, విస్తతంగా అందేలా చూడాలని అధికారులను కోరారు. ముఖ్యంగా రాబోయే రెండు, మూడు నెలల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను, సలహాలను తీసుకోవాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చేస్తున్నామన్నారు. ట్యాంకర్ల సరఫరాదారులకు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజక వర్గాలకు సంబంధించి 2022 అక్టోబర్ వరకు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన నీటి సరఫరా బిల్లులు రూ.41.69 కోట్లను ఈ నెల ఐదో తేదీన ప్రభుత్వం చెల్లించినదన్నారు. మిగిలిన బిల్లులకు త్వరలోనే విధులు విడుదలయ్యేలా చూస్తామన్నారు. ఏప్రిల్ నెలలో తాగునీటి అవసరాలపై ఈ నెలాఖరులోగా వాటర్ ఆడిట్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో మనిషికి రోజుకి 40 లీటర్ల నీటి సరఫరా ఉండేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఆర్.డబ్ల్యు.ఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు పచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ నిర్మాణాలలో పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన వాటిని ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభోత్సవం చేయించి సంబంధిత శాఖలకు ఆ భవనాలను సత్వరమే అప్పగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధిహామి పథకానికి సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 1.44 కోట్ల పని దినాలు కల్పించేలా చర్యలు, సమగ్ర పర్యవేక్షణ ఉండాలని ఆయన ఆదేశించారు.

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ట్యాంకర్లకు రూ.2 కోట్ల నిధులు

తాగునీటి ఎద్దడి ప్రాంతాలలో నీటి సరఫరా ట్యాంకర్ల కోసం రూ.2 కోట్లను తన ఎంపీ ల్యాడ్స్ విధుల నుండి ఇచ్చినట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అవకాశముంటే రెండు, మూడు రోజులలో ఆ ట్యాంకర్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను కోరారు.

సమస్యలపై చర్చించిన ప్రజాప్రతినిధులు

వచ్చే వేసవిని దష్టిలో పెట్టుకొని కనిగిరి మండలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని జడ్పీటిసి ఎం. కస్తూరిరెడ్డి కోరారు. చీమకుర్తి మండలంలోని నాలుగు గ్రామాలకు రామతీర్థం నుండి నీటిని సరఫరా చేయడానికి పైపైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జడ్పీటిసి వేమా శ్రీనివాసరావు కోరారు. హెచ్.ఎం.పాడుకు సాగర్ నీటిని సరఫరా చేసే పైపైన్లు తరచూ దెబ్బతింటున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపిపి గాయం సావిత్రి కోరారు. కురిచేడులోనూ ఇదే సమస్య ఉందని, పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపిపి బి.కోటేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు.

రేషన్ అక్రమ రవాణాపై విచారణ జరపండి

త్రిపురాంతకం మండలంలో రేషన్ మాఫియా రెచ్చిపోయి అక్రమ రవాణా చేపడుతుందని, వీటిపై సమగ్ర విచారణ జరపాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను ఆ మండల జడ్పీటిసి మాకం జాన్‌పాల్ కోరారు. రేషన్ అక్రమ రవాణా జిల్లావ్యాప్తంగా జరుగుతుందని, పౌర సరఫరాల అధికారులు పట్టించుకోవట్లేదని చెప్పారు.

సమావేశానికి ప్రజాప్రతినిధుల డుమ్మా

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. జిల్లాకు చెందిన మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీలు, అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరు కాలేదు. మంత్రితో పాటు కొందరు ఎమ్మెల్యేలు అందుబాటులో ఉన్నా సమావేశానికి గైర్హాజరు కావటం గమనార్హం. కేవలం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాత్రమే హాజరయ్యారు. సమావేశం ముగిసిన తరువాత మాగుంట శ్రీనివాసులురెడ్డి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని సభకు పరిచయం చేశారు. సమావేశంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి, బాపట్ల డిఆర్‌ఒ సిహెచ్ సత్యబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎవి పుల్లారావు

రిజర్వేషన్ల కల్పనలో ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్నా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎవి పుల్లారావు అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, సిఐ టియు నగర కమిటీల ఆధ్వర్యంలో గురువారం సిఐటియు జిల్లా కార్యా లయంలో మహిళా సదస్సు నిర్వహించారు.ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీదేవి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి రమేష్ మాట్లాడారు. సదస్సుకు ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, మున్సిపాలిటి యూనియన్ నాయకులు టి విజయ, కె సామ్రాజ్యం, పట్టణ ఆర్పి యూనియన్ జిల్లా నాయకులు ఆర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పరీక్ష సామాగ్రి అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పూసపాడు ఎస్‌కెఎవిఎస్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పర్చూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగబైరు శ్రీనివాసరావు, సెక్రెటరీ పి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు 25మంది విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్ను, పెన్సిల్, జామెంట్రీ వస్తువులను గురువారం బహుకరించారు. 10వ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ప్రగతి పథంలో పయనించాలని ఎన్ శ్రీనివాసరావు, సదానందరెడ్డి కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె శ్రీనివాసరావు, వై ప్రభాకరరావు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం చిత్రపటం బహుకరిస్తున్న మైనార్టీలు

వైసిపి పాలనలో మైనారిటీల సంక్షేమం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని ఎల్‌బిఎస్ నగర్లో ఉన్న ముస్లిం షాదీఖానాలో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమేళ్ళనంకు తాజా మాజీ ఎంఎల్‌ఎ కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ హాజరయ్యారు. సభలో వారు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమనికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నేరుగా పథకాలు అందించారని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, షేక్ సలీమ్, షేక్ మహిమూద్, షేక్ కబీర్, షేక్ అల్లాబక్షి, అబ్దుల్ రహీమ్, వలీ, షేక్ నాగుర్ బాషా, షేక్ జవాబ్, షేక్ సుభాని, సయ్యద్ అమీర్, షేక్ రహిమాన్, షేక్ బుడే, అల్తబ్ భాయ్, పఠాన్ రహమతుల్లా, షేక్ సత్తార్, షేక్ మకుం బాషా, షేక్ అబ్దుల్, షేక్ సుభానీ, షేక్ అల్లా బక్షి, షేక్ జిలాని జాకాబ్, షేక్ యామిన్, షేక్ ఖాదర్ బాషా, షేక్ బుజ్జి, షేక్ జిలానీ, షేక్ షరీఫ్, సయ్యద్ బాబు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వికలాంగుల సంఘం నాయకులు

6న వికలాంగుల మహా గర్జన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సామాజికంగా వివక్షతకు గురవుతున్న వికలాంగులకు సమాజంలో అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 9న ఛలో అమరావతి వికలాంగుల మహా గర్జన జయప్రదం చేయాలని కోరుతూ వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి అచ్యుత రామరాజు, గడ్డం జాన్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెన్షన్ రూ.6వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు, మున్సిపల్ షాపుల కేటాయింపుల్లో 3శాతం రిజర్వేషను అమలు చేయాలని కోరారు. వికలాంగుల స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఉపాధికి 50శాతం సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ మహమ్మద్ భాష, మీరావలి, జల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణంలో కొరవడిన నాణ్యత

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పట్టణంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు, రోడ్డు నిర్మాణం పూర్తయింది. సైడ్ కాలువల పని సాగుతూ ఉంది. అయితే డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత లోపంతో జరుగుతు న్నాయి. కొన్ని ప్రాంతాల్లో రెండు వరుసల ఐరన్ రాడ్ లు వేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో ఒక్క రాడ్ తోనే సరిపెడుతూ నిర్మిస్తున్నారు. స్థానిక పంచాయతీ కార్యాల యం సమీపంలో నిర్మించిన డ్రైనేజీ కాలువ స్లాబ్ వేసిన మరుసటి రోజే పగుళ్లు ఏర్పడి కనిపిస్తుంది. సైడు పోసిన డ్రైనేజీ కాలువ గోడలు అక్కడక్కడ కాంక్రీట్ కూరక పోవడంతో నిర్మాణ లోపం కనిపిస్తుంది.

ఇష్టా రాజ్యాంగ మెలికలు

డ్రైనేజీ నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థ అధికారులు తమ ఇష్టా రీతిన ఒంపులు తిప్పుతూ నిర్మిస్తున్నారు. కొంత మంది భవన యజమానులకు అనుకూలంగా అవసరమైన మేరకు వదిలి రోడ్డు వెడల్పు తగ్గినప్పటికీ డ్రైనేజీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ మలుపులు ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. కొన్ని ప్రాంతాల్లో రోడ్డు ఇరుకైపోయింది. ప్రశ్నించేవాళ్లు లేకపోవడంతో జాతీయ రహదారి అధికారులు, నిర్మాణ సంస్థ తమ పని తాము చక్కబెడుతున్నారు. అవసరం లేని చోట కూడా మెలికలు

ఇష్టారీతిన మలుపులు తిప్పి, గుంటలు వదిలేని కాలువలు

తిప్పుతూ భవన యజమానులకు మేలు చేస్తున్నారు.

షాపుల ముందు పూడ్చని గోతులు

డ్రైనేజీ నిర్మాణంలో ప్రధాన రహదారి వెంట ఇష్టారాజ్యంగా మట్టి తీసుకుపోయి తమకు అవసరమైన చోట వేసుకున్న నిర్మాణ సంస్థ, డ్రైనేజీ నిర్మాణం చేసిన తర్వాత షాపుల ముందల గుంతలు పూడ్చక పోవడంతో షాపుల వారే సొంత ఖర్చుతో పూడ్చుకుంటూ ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. వందల లారీల మట్టిని తరలించు కుపోయి అవసరమైన చోట గుంతలు పూడుస్తున్నారు. షాపుల ముందు మాత్రం మీరే పూడ్చుకావాలని చెప్పడంతో చేసేదేమీ లేక షాపుల యజమానులే పూడ్చుకుంటున్నారు.

మహిళలకు కుట్టు శిక్షణ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గత 100రోజులుగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం ధృవీకరణ పత్రాలు వైస్ ఎంపీపీ కోటా ప్రసన్న చేతుల మీదుగా అందశారు. సభకు నాగబైరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహళలు నేర్చుకున్న టైలరింగ్ కుటుంబానికి ఆర్థికంగా, అండగా నిలవాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక గ్రూపుల్లోని మహిళలు బ్యాంకు రుణాలు పొందేందుకు ఈ ధృవీకరణ పత్రాలు ఉపయోగపడతాయని అన్నారు. టైలరింగ్ శిక్షణకురాలు దగ్గుబాటి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈపాటికే సొంతంగా డిజైన్స్, డ్రెస్సులు తయారు చేస్తున్న వారిని

కుట్టు శిక్షణ ధృవీకరణ పత్రాలు ఇస్తున్న కోట ప్రసన్న

అభినందించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, పాబోలు ఉదయ భాస్కర్, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రం పాల్గొన్నారు.

స్వీయరక్షణపై అవగాహన

సభలో మాట్లాడుతున్న జడ్జి కె ప్రశాంతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవం గురువారం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జ్ కె ప్రశాంతి, సిడిపిఓ సుభద్ర మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా సాధికారత, మహిళా చట్టాలు, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అంశాలపై అవగాహన కల్పించారు. మహిలల రక్షణకై ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశా యాప్, ఉమెన్స్ హెల్ప్ లైన్ 181 గురించి వివరించారు. మహిళలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు పి దీపదేవి, ఎం అన్నపూర్ణ, ఎం రాధా, టి శిరీష, కె పద్మ, సిహెచ్ సుజాత పాల్గొన్నారు.

వేటపాలెం : స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాల ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ భాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. కళాశాల పౌండర్ చైర్మన్ వనమా వెంకటేశ్వరరావు, పి శ్రీదేవి హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. మహిళలు ఆత్మ స్థైర్యంతో ఏ పనిలోనైనా ముందుకు సాగాలని అన్నారు. ఎలాంటి వత్తిడులైనా అధిగమించి విజయాన్ని చేరుకోగలరని తెలిపారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పి శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆర్ ధనలక్ష్మి, లక్ష్మి తులసిచావలి, బబిత జైన్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ కళాశాలలో మహిళా దినోత్సవం

సిసి రోడ్డు పనులు పరిశీలించిన కరణం వెంకటేష్

ప్రజాశక్తి - చీరాల

స్థానిక మసీద్ సెంటర్లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వైసీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ గురువారం పరిశీలించారు. ఆయన వెంట చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బొనిగల జై సన్ బాబు, వైసిపి పట్టణ కార్యదర్శి చిలుకోటి శ్రీనివాసరావు, కౌన్సిలర్ మామిడాల రాములు, బండికళ్ళ నరేష్ ఉన్నారు.

మసీదు సెంటర్లో సిసి రోడ్డు పరిశీలిస్తున్న వెంకటేష్

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రాంజీ

ఎంఎల్‌ఎ ప్రకాష్‌రెడ్డి అనుచరులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

అనంతపురం జిల్లా రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి గ్రామంలో కొద్ది రోజుల క్రితం గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేద వర్గాలపై బుధవారం రాత్రి అక్కడి ఎంఎల్‌ఎ టి ప్రకాష్‌రెడ్డి అనుచరులు తగలబెట్టి, జై భీమ్ రావు భారత్ పార్టీ రాప్తాడు ఎంఎల్‌ఎ అభ్యర్థి గౌరీనరేష్ కార్యకర్త విజయ్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దుండగులపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రేపల్లె అభ్యర్థి దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ముద్దాయి అప్రూవర్‌గా మారి నేడు జై భీమ్ రావ్ భారత్ పార్టీ పులివెందుల ఎంఎల్‌ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ దస్తగిరి బుధవారం ప్రసన్నాయపల్లి గ్రామంలో గుడిసెలు వేసిన ప్రాంతాన్ని సందర్శించారని అన్నారు. దస్తగిరి పర్యటనను జీర్ణించుకోలేని అధికార వైసిపి కార్యకర్తలైన ప్రకాష్‌రెడ్డి అనుచరులు ఈ విధమైన దారుణాలకు పాల్పడటం శోచనీయమని అన్నారు. బాధితులు తమపై జరిగిన దాడిని, గుడిసెలు తగలబెట్టడాన్ని రాప్తాడు ఇన్చార్జి సిఐ నరేంద్రకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పిర్యాదును స్వీకరించకపోగా బాధితులను బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం ప్రకారమే పోలీసు వ్యవస్థ పని చేస్తుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం, ఎస్సీ కమిషన్, మానవ హక్కుల కమిషన్లు సత్వరమే స్పందించి ఘటనకు పాల్పడిన బాధ్యులపై చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ అధినేత జడా శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు బాధితులకు మద్దతుగా ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. సమావేశంలో జైభీం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ కర్రా బాబురావులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లూరు

భవనాలు ప్రారంభిస్తున్న అశోక్‌బాబు

మండలంలోని దోనేపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ప్రజలకు అందు బాటులో ఉండాలనే ఉద్దేశంతో సచివాలయం, వాలంటరీ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలను ప్రజలకు అందుబాటు లోకి తీసుకొచ్చారని అన్నారు. దీనిని ప్రతిపక్షాలు వీటిని ఓర్వలేక ప్రభుత్వంలో సంక్షేమమే తప్ప అభివృద్ధి లేదని విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. దోనేపూడి అనే చిన్న గ్రామంలో రూ.40లక్షలతో సచివాలయం, రూ.20లక్షలు రైతు భరోసా కేంద్రం, రూ.20లక్షలతో కాల్వపై నిర్మించిన కలవర్టుకు కలిపి రూ.80లక్షలతో చిన్న గ్రామాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ఇవన్నీ ప్రతిపక్షాలకు కనిపించడం లేదని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుంటే ప్రతిపక్షాలు ఓర్వ లేకపోతున్నాయని అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డిని మరల సిఎంను చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సూర్యదేవర రామకృష్ణ, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, జెడ్పిటిసి చొప్పర సుబ్బారావు, ధోనేపూడి సర్పంచ్ వాగోలు గౌతమి, సచివాలయ సెక్రెటరీ దానయ్య పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

స్థానిక ఈర్లకొండలోని కిశోర్ గ్రానైట్ క్వారీ ప్రాంగణంలో మండలంలోని కొప్పెరపాడు, వల్లాపల్లి, వెలమవారిపాలెం, అంబడిపూడి, కొమ్మినేనివారి పాలెం, వైదన, కొప్పెరపాడు, ఎస్ఎల్ గుడిపాడు, సూరేపల్లి, రామాంజనేయపురం, గొర్రెపాడు, కూకట్లపల్లి, కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాల క్లస్టర్, యూనిట్, బూత్ పేజీ నేస్తం సభ్యులతో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ గురువారం సమీక్షించారు. తాజా రాజకీయాలు, ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. జగన్ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయాలని అన్నారు. జగన్ రెడ్డి తన అసమర్ధ, స్వార్థపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని అన్నారు. అందరూ ఐకమత్యంతో పనిచేసి సైకో ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని అన్నారు. లక్షలాది మంది సమక్షంలో ఇటీవల చంద్రబాబు ప్రకటించిన జయహో బీసీ డిక్లరేషన్‌తో వైసీపీ ప్రభుత్వానికి గుండెలు అదురుతున్నాయని అన్నారు. 140కిపైగా బీసీ కులాల్లోని ప్రతి వర్గాన్ని సంప్రదించి టీడీపీ, జనసేన ప్రకటించిన ఉమ్మడి బీసీ డిక్లరేషన్ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. బీసీల

కార్యకర్తలతో సమీక్షిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

రిజర్వేషన్లు జగన్ రెడ్డి తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 16,700మంది బిసిలకు రాజ్యాంగ పదవులు దూరం చేశాడని అన్నారు. రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లించాడని ఆరోపించారు.

బీసీ వర్గాల్లో చేతి వృత్తుల్ని నమ్ముకు న్నవారి కోసం చంద్రబాబు తీసుకొచ్చిన ఆదరణ పథకాన్ని జగన్ రెడ్డి రద్దు చేశాడని అన్నారు. ఆదరణ పనిముట్లు, పరికరాలను తుప్పుపట్టిపోయేలా చేయడానికి సిఎం జగన్ ఇష్టపడ్డాడుగానీ, బీసీలకు ఇవ్వలేదని అన్నారు. వైసిపి పాలనలో నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య సహా దాదాపు 300మంది బీసీ నేతల్ని దారుణంగా చంపించిన బీసీ ద్రోహి అని ఆరోపించారు. తన అక్కను ఏడిపిస్తున్నాడని అడ్డుకున్న చిన్నారి మణికంఠను పెట్రోల్ పోసి తగలబెట్టిన వైసీపీ దుర్మార్గుల దుర్మార్గాన్ని సమర్థించిన జగన్ రెడ్డి బీసీ వ్యతిరేక నైజాన్ని ఎప్పటికీ మరువకూడదని అన్నారు. కీలక పదవుల్ని బీసీలకే ఇచ్చామని, 70శాతం నామి నేటెడ్ పదవులు బీసీలతో నింపామని చెప్పారు. టీటీడీ ఛైర్మన్‌గా ఇప్పుడు జగన్‌రెడ్డి ఎవరిని నియమించారో, టీడీపీ ప్రభుత్వంలో ఎవరున్నారో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబు నాడు పుట్టాసుధాకర్ యాదవ్, కాగిత వెంకట్రావు వంటి బీసీ నాయకుల్ని టీటీడీ ఛైర్మన్లను చేస్తే జగన్‌రెడ్డి తన సొంత సామాజిక వర్గానికి చెందిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డిని ఛైర్మన్లుగా నియమించిన ఘనుడని అన్నారు.

ప్రకాశం జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించిన సిఎం జగన్‌రెడ్డి వెలుగొండ ప్రాజెక్టుపై జిల్లా ప్రజలను మరోసారి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన రెండు టన్నెళ్ళు పూర్తికాకుండానే నీళ్ళు ఇచ్చి జాతికి అంకితం చేశామని పైలాన్ ప్రారంభించిన జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సరికాదని అన్నారు. వచ్చే జూన్, జూలై మాసంలోనే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు నీళ్లు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిర్వాసితుల ఊసేలేకుండా వారికి ఇవ్వాల్సిన ఎస్ఎ, ఆర్ఆర్ ప్యాకేజీపై కానీ, పునరావాసంపై కానీ స్పష్టమైన ప్రకటన చేయకుండా నిధులు ఇస్తానని అనడం ఎన్నికల కోసం మభ్యపెట్టడమేనని అన్నారు.

సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షులు మహేష్

అరాచక శక్తులపై యుద్ధం

ప్రజాశక్తి - రేపల్లె

అరాచక శక్తులపై పోరాడేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి మంగళగిరి జనసేన కార్యాలయం సమీపంలోని అపార్ట్మెంట్లో పోలీసులు సోదా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్థానిక జనసేన కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను అడ్డు పెట్టుకోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతిపక్షాలను ఎదుర్కొనలేక పోలీసులతో దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. పోలీసులు చట్టబద్ధంగా పనిచేయాలని కోరారు. రాక్షస పాలనను అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిడిపి, జనసేన కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులకు పాల్పడటం చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. త్వరలో వైసిపి పాలనకు చమర గీతం పాడి టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు.

సమావేశంలో మాట్లాడతున్న ఎంపిడిఒ శివసుబ్రమణ్యం

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీడీఓ శివ సుబ్రహ్మణ్యం సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పి రజిని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హత ఉన్న వారందరికీ అందజేయాలని అన్నారు. ఎంఈఓ గోపి మాట్లాడుతూ మండలంలో 255 మంది విద్యార్థులకు టేబుళ్ళు పంపిణీ చేశామని చెప్పారు. తహశీల్దారు నాగరాజు, ఎస్ఐ నాగ శ్రీను, ఎపిఎం వెంకట్రావు, పంచాయతీ రాజ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు జివిఆర్ హాస్పిటల్ ప్రారంభం

• అందరికీ అందుబాటులో ఆధునిక వైద్యం • జీవిఆర్ హాస్పిటల్ ఎండి పల్లె సాధన గ్రేస్

ప్రజాశక్తి - చీరాల

దూర ప్రాంతాలకు వెళ్లకుండా అత్యాధునిక వైద్యాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే జివిఆర్ అల్ట్రా కేర్ మల్టీస్పెషలిటి హాస్పిటల్ లక్ష్యమని డాక్టర్ పల్లె ప్రదీప్ రతన్, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ పల్లె సాధన గ్రేస్ దంపతులు తెలిపారు. మసీదు సెంటర్, చర్చి కాంపౌండ్ రోడ్డులో నూతనంగా జీవిఆర్ అల్ట్రా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నేడు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ వైద్యులు డాక్టర్ గోరంట్ల సుబ్బారావు, డాక్టర్ బండ్లమూడి పేరయ్య చౌదరి, డాక్టర్ బండ్లమూడి సరిత చౌదరి హాజరవుతారని తెలిపారు. గతంలో రవి పార్సెల్ పక్కన జివిఆర్ హాస్పిటల్ ప్రజలకు వైద్య సేవలు అందించిందని అన్నారు. నూతనంగా హాస్పటల్ ప్రారంభించి అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జనరల్, ఎమర్జెన్సీ కేసులు, వెంటిలేటర్, డిఎక్సరే సదుపాయం, ల్యాబ్, మెడికల్ షాప్, అంబులెన్స్ వసతులతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జివిఆర్ అల్ట్రా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

‘జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమం’

ప్రజాశక్తి - పర్చూరు

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని రాజ్య సభ సభ్యులు, వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన సిద్ధం సన్నాహక సభలో ఆయన మాట్లాడారు. ఆయనకు వైసిపి ఇంచార్జి యడం బాలాజీ ఆహ్వానించారు. యడం బాలాజీ మాట్లాడుతూ పేదలకు మళ్ళీ సంక్షేమ పథకాలు అందాలన్నా, సామాన్య కార్యకర్తలకు టికెట్లు ఇవ్వడంపై జగన్ ధైర్యాన్ని మెచ్చుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సిద్ధం సభ అనంతరం అక్కడి నుండే పర్చూరు ఎన్నికల శంఖారావం పూరించాలని అన్నారు. 175 నియోజకవర్గాల్లో గెలిచే మొదటి నియోజకవర్గం పర్చూరే కావాలని గట్టిగా నినాదం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కల్లం సాయి, నాయకులు కఠారి అప్పారావు, నీరుకట్టు వాసుబాబు, బండారు ప్రభాకరరావు, కొల్లా వెంకట్రావు, నాగేశ్వరరెడ్డి, గాజుల రమేష్, షేక్ బాబుల్లా, మైలా చిన్న నాగేశ్వరరావు, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, షేక్ కాలేష, పఠాన్ కాలేష, బండి నాగేంద్రం, పాలేరు వీరయ్య, పేరం సుబ్బారావు, కంచెనపల్లి రమేష్, గాదె సురేష్, కట్టే ప్రభుదాసు, జంగా అనిల్, ఆకుల హేమంత్, కూరాకుల ఇస్సాకు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్యరామిరెడ్డి

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - చీరాల

కొత్తపేట జడ్పీ హైస్కూల్లో బత్తుల సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ గురువారం అందజేశారు. సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తుల బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. విద్యార్థి దశకు 10వ తరగతి కీలకం అన్నారు. అందులో రాణించిన ప్రతి విద్యార్థి ఇంటర్, డిగ్రీ ఫలితాలు మెరుగైన ప్రతిభ కనపరస్తారని అన్నారు. నిరంతరం కష్టపడి చదివి పరీక్షల్లో ఆశించిన విజయం సాధించాలని అన్నారు. తల్లి దండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల కలలు నెరవేర్చే విధంగా పట్టుదలతో పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, సుందర్రావు, ఎలమందరెడ్డి, నాగవీర భద్రచారి, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరీక్షా సామాగ్రి అందజేస్తున్న బత్తుల బ్రహ్మారెడ్డి

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈపూరు గణేష్

చేయూత నగదు పంపిణీ

ప్రజాశక్తి -రేపల్లె

ఆడపడుచులను ఆదుకునేందుకు వీలుగా జగనన్న చేయూత పథకానికి శ్రీకారం చుట్టారని వైసిపి ఇంఛార్జి డాక్టర్ గణేష్ అన్నారు. పట్టణంలోని సీతారామ యోగిని కళ్యాణ మండపంలో గురువారం చేయూత చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మండల, పట్టణ పరిధిలోని మహిళలకు లక్షల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. పేద మహిళలంతా ఉన్నతంగా ఎదగడానికి సిఎం ఎన్నో అవకాశాలను అమలు చేస్తున్నారని చెప్పారు. సమాజంలో ధైర్యంగా జీవించడానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. మహిళల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర చరిత్రలో జగన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కుల, మత భేదాలు లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికి పథకాలను అందిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించబట్టే మహిళలకు పెద్ద ఎత్తున మేలు చేసే పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. 45 నుండి 60ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల అభ్యున్నతి కోసం సొంత కుటుంబ సభ్యుని వలె ఏడాదికి రూ.18,750అందిస్తున్నారని అన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి, స్వయం ఉపాధి కొరకు పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ్ గుప్తా పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో వివరిస్తున్న కొండయ్య

పేదలకు మేలు చేసే సూపర్‌సిక్స్

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వంతో విసిగిపోయారని టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఓట్లతో వైసిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మండలంలోని వాడరేవులో టిడిపి మేనిఫెస్టో వివరిస్తూ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపితోనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతాయని అన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మెరుగైన పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని అన్నారు. టిడిపికి మద్దతు ఇవ్వాలని ఇంటింటికి తిరిగి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌతరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, డేటా నాగేశ్వరరావు, చప్పిడి లక్ష్మి, ధోని కనకరాజు, గోశాల శ్రీను, బందు గురవయ్య, మంచాల రామిరెడ్డి, లావేటి శ్రీనివాస్ తేజ, రమేష్, తేలబ్రోలు నాగేశ్వరరావు, విన్నకోట జగదీష్, రంగరాజు, పృధ్వి రామారావు, వంగపాటి నరసింహారావు, తారక రాముడు, రావూరి శేషగిరి, పఠాన్ అయూబ్ కాన్ పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి విశేష కృషి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తూ.. పేదల జీవితాలలో వెలుగులు నింపుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. వైఎస్ఆర్ చేయూత నాల్గొవ విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని అనకాపల్లి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి గురువారం ప్రారంభించారు. డిఆర్ డిఎ ఆధ్వర్యంలో జిల్లాలోనూ ఈ కార్యక్రమాన్ని స్థానిక స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి జిల్లాలోని లబ్ధిదారులైన మహిళలకు చెక్కు అందజేశారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. మహిళల ఆర్థిక అభివద్ధికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చేయూతనందిస్తుం దన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పీడి సిహెచ్ కృష్ణ, డిఆర్‌డిఏ అధికారులు సురేష్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా